Universal
UNIVERSAL CORPORATION

# యూనివర్సల్ కార్పోరేషన్ పర్యావరణ విధానం

సుస్థిర కార్యకలాపాలకు మద్దతుగా పర్యావరణ పనితీరులో తమ వాటాదారులు ఉన్నత ప్రమాణాలు సాధించేలా చేయడమనేది యూనివర్సల్ ప్రాథమిక బాధ్యతగా ఉంటోంది. మేము కార్యకలాపాలు నిర్వహించే సమాజాల పట్ల మా నిబద్ధతలను నిర్వహించడానికి మా ప్రపంచ పర్యావరణ ప్రమాదాలు మరియు అవకాశాలు అర్థం చేసుకోవడమనేది మాకు కీలకం. యూనివర్సల్ తన ప్రపంచ స్థాయి ఉనికిలో మూడు ప్రాథమిక పర్యావరణ ప్రమాదాలను గుర్తించింది : నీటి వినియోగం, వ్యర్థాల ఉత్పత్తి, మరియు గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు. మా సంక్లిష్ట పర్యావరణ ప్రభావాలను అర్థం చేసుకోవడం కోసం వాటాదారులతో సమీక్ష నిర్వహించడం ద్వారా, ఈ ప్రాథమిక పర్యావరణ ప్రమాదాలను మేము గుర్తించాము.

మా వ్యాపారం మరియు వాటాదారుల కట్టుబాట్లను సమర్థించడం కోసం, యూనివర్సల్‌లో మేము పనిచేసే ప్రదేశాలలోని అన్ని పర్యావరణ చట్టాలు మరియు నిబంధనలను పాటిస్తాము. ఒక బాధ్యతాయుతమైన కార్పొరేట్ సంస్థగా ఉండడానికి మరియు కొనసాగడానికి పర్యావరణానికి అనుగుణంగా వ్యవహరించడమనేది ఒక కీలక అంశం. గాలి, నీరు, మరియు మృత్తికలోకి కాలుష్యకాలు లేదా కాలుష్య కారకాలను వదలడం లేదా కలపడాన్ని తగ్గించడం, అలాంటి చర్యలను అడ్డుకోవడం, లేదా నియంత్రించడంతో పాటు వాతావరణ మార్పు ప్రభావాల పరిష్కరించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించడం కోసం ప్రపంచ వ్యాప్తంగా అనేక పర్యావరణ చట్టాలు మరియు నియంత్రణలు తీసుకొచ్చారు. వర్తించే అన్ని పర్యావరణ చట్టాలు మరియు నియంత్రణలకు కట్టుబడి ఉండడమే యూనివర్సల్ విధానం.

యూనివర్సల్ తాను గుర్తించిన పర్యావరణ ప్రభావాలను స్థిరంగా మరియు బాధ్యతాయుతంగా పర్యవేక్షించడాన్ని మరియు నిర్వహించడాన్ని కొనసాగిస్తుంది. నీటిని మేము సుస్థిరమైన మరియు బాధ్యతాయుతమైన మార్గంలో నిర్వహించడాన్ని కొనసాగిస్తాము. కార్యకలాపాల పరంగా అవకాశం ఉన్న ప్రతిచోట మేము వృథా తగ్గించడం మరియు పునర్వినియోగించడం లేదా రీసైకిల్ చేయడం కొనసాగిస్తాము. మా కార్యకలాపాలు మరియు సరఫరా గొలుసులో సామర్థ్యాలు మెరుగుపరచడాన్ని మరియు పునరుత్పాదక ఇంధనాల వినియోగం దిశగా పనిచేయడాన్ని మేము కొనసాగిస్తాము. చివరగా, మేము మా కార్యకలాపాలు మరియు మా సరఫరా గొలుసులో అటవీకరణ మరియు సుస్థిర

మూలాలు కలిగిన కలప వినియోగాన్ని కూడా ప్రోత్సహిస్తాము. వాతావరణ మార్పులను పరిష్కరించడం మరియు మా వాతావరణ మార్పు ప్రమాదాలు నిర్వహించడం అనే మా ప్రయత్నాల్లో ఈ చర్యలనేవి ఒక భాగంగా ఉంటాయి.

పర్యావరణ పనితీరులో ఉన్నత ప్రమాణం సాధించడం కొనసాగించే పనిలో యూనివర్సల్ తన విభిన్న వాటాదారులను నిమగ్నం చేయడంతో పాటు తన కార్యకలాపాలను నిరంతరం సమీక్షిస్తుంది. మేము కార్యకలాపాలు నిర్వహించే ప్రదేశాల్లో మా ప్రభావాలను మదింపు చేయడాన్ని మరియు ఉత్తమ నిర్వహణ పద్ధతులను అమలు చేయడాన్ని మేము కొనసాగిస్తాము. ఈ పర్యావరణ ప్రభావాలకు సంబంధించి మేము మా ఉద్యోగుల్లో అవగాహన పెంచుతాము మరియు మా సరఫరాదారులతో కూడా మేము ఈ విధానం అమలు చేస్తాము.

మేము విభిన్న పరిసరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కారణంగా, స్థానిక కార్యకలాపాల పర్యావరణం కోసం తగినవిగా ఉండే విధానాలు మరియు కార్యక్రమాలను మా స్థానిక బృందాలు అభివృద్ధి చేస్తాయి, సంస్థాగత వనరులకు కట్టుబడి ఉంటాయి మరియు వర్తించే చట్టాలు, యూనివర్సల్ ప్రవర్తనా నియమావళి మరియు ఇతర వర్తించే విధానాలు, మరియు ఈ పర్యావరణ విధానానికి కట్టుబడి ఉండేలా మా కార్మికులకు అవగాహన కల్పిస్తాయి. యూనివర్సల్ కార్పొరేషన్ నామినేటింగ్ మరియు కార్పొరేట్ గవర్నెన్స్ కమిటీ ద్వారా ఈ విధానం క్రమం తప్పకుండా సమీక్షించబడుతుంది మరియు అవసరం మేరకు సవరించబడుతుంది.